## మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని కలిసిన విద్యార్థి నాయకులు

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మంత్రికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న నేతలు

అనంతపురం జిల్లా పర్యటనలో ఉన్న కార్మిక కర్మాగార వైద్య భీమసేవల శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్‌ని జనసేన జిల్లా కార్యదర్శి భగత్‌సింగ్ విద్యార్థి విభాగం నాయకులు సిద్దు ఏఐఎస్‌బి జిల్లా ప్రధాన కార్యదర్శి షాపి రెడ్డిపల్లి పృథ్వి, విద్యార్థి నిరుద్యోగ ఐక్యవేదిక వినోద్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మూర్తి మర్యాద పూర్వకంగా కలిశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రైవేట్ రంగంలో పని చేస్తున్న కార ఇమకులకు టైం స్కేల్ మినిమం స్కేల్‌ప్రకారం వేతనాలు ఇవ్వాలని మంత్రిని కోరారు.

## గ్రామీణ రోడ్లకు కూటమి ప్రభుత్వంలో మహర్ధశ



సిసి రోడ్డుకు భూమి పూజ చేస్తున్న తేదేపా నాయకులు

కూడేరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

కూడేరు మండల పరిధిలోని పి.నారాయణపురం, గ్రామ పంచాయితీలో గురువారం సిసి రోడ్ల పనులకు భూమి పూజ కార్యక్రమాలు గనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిఎన్‌టియుసి జిల్లా ఉపాధ్యక్షులు రోటర్ నాగరాజు, మాజీ మండల కన్వీనర్ ఎంఎం హల్లి దేవేంద్ర, కూడేరు మండల డీలర్ సంఘం అధ్యక్షులు పూజారి రాజు, తెదేపా ఎస్సీ సెల్ మండల నాయకుడు లక్ష్మన్న, గ్రామపంచాయితీ సర్పంచు హనుమంతరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలోనే గ్రామాల్లోని రోడ్లుకు మహర్ధశ ఏర్పడిందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశశ్ గ్రామాలలోని కాలనీలలో సిసి రోడ్ల పనులు శర వేగంగా జరుగుతున్నాయని అన్నారు. నారాయణపురం గ్రామంలో 20 లోల రూపాయల సిసి రోడ్లకు నిధులు విడుదల చేసిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశశ్‌కు గ్రామ ప్రజలు తెలుగుదేశం సభ్యులు రుణపడి ఉంటామని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నాయకులు బోయ ఓబుళపతి, ఏటిఎం అక్కలన్న, గ్రామ కమిటీ అధ్యక్షులు పోతులూరి, వన్నూరుస్వామి, కబాబ్నారాయణ, అక్కలన్న, నేసే మధు, చాకలి వన్నూరుస్వామి, రాంభూపాల్, బోయ రవి, తెలుగు యువత నాయకులు జె.రవి, బోయ మారుతి, జె.హరినాథ్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడిని చంపడం హేయమైన చర్య

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) అనంతపురం జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు కళ్యాణి, ఎర్రిస్వామి మాట్లాడుతూ.. రాయచోటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొత్తపల్లిలో సిఎస్.యేజీయాస్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు చనిపోవడం హేయమైన చర్యని ఉపాధ్యాయులకే రక్షణలేకుండా పోయిందన్నారు. సమాజంలో సమాజం ఎటు పోతుందో తెలియని పరిస్థితి అని ఉపాధ్యాయులు భయబ్రాంతులకు గురయ్యే పరిస్థితి ఏర్పడుతుందని స్వేచ్ఛగా విధులు నిర్వహించే పరిస్థితి లేకుండా పోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్‌లో ఫుడ్ కార్నివల్ ఈవెంట్

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

హౌసింగ్ బోర్డులో ఉన్న శ్రీ చైతన్య స్కూల్ ఏటిపి 8లో సోషల్ వీక్ సెలెబ్రేషన్‌లో భాగంగా ఫుడ్ కార్నివల్ ఈవెంట్ జరిగింది. దీనిలో ప్రైమరీ విద్యార్థులు వారి తల్లిదండ్రుల సహకారంతో ఫుడ్ తయారుచేయించుకొని తీసుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఏజి సుబ్బారెడ్డి, హాజరై డైట్ బ్యాలెన్స్, మెయిన్‌టెన్స్ గురించి వివరించి వారిని ప్రోత్సహించారు. ప్రిన్సిపాల్ నేత్రవతి, కోఆర్డినేటర్ నాగభూషణం, డీన్ అరుణ్ కిరణ్, ప్రైమరీ కోఆర్డినేటర్ పూజ ప్రీ ప్రైమరీ కోఆర్డినేటర్ సబితలు హాజరై సమీక్షించారు. ఇన్‌చార్జ్‌లు దైవకృప, అర్షియా, రషీదాఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. జంక్ ఫుడ్ అరికట్టడానికి డైట్ ప్రాముఖ్యతను తెలియజేయడానికి శ్రీ చైతన్య యాజమాన్యం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నందుకు ప్రిన్సిపాల్ నేత్రావతి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముగిసిన పాలిటెక్ ఫెస్ట్-2024

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

.అనంతపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో గత రెండు రోజులుగా జరుగుతున్న పాలిటెక్ ఫెస్ట్-2024 గురువారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి సాంకేతిక విద్యాశాఖ నుంచి వచ్చిన వేణు మాదవ్ హాజరై, విద్యార్థులు తయారు చేసిన వివిధ ప్రాజెక్టులను పరిక్షించారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతలుగా హాజరైన జెఎన్‌టియు ఇఇఇ బ్రాంచ్ విభాగం ప్రొఫెసర్ రాజశేఖర్‌రెడ్డి, కియా నుంచి వచ్చిన ప్రతినిధులు ఫెస్ట్‌లో పాల్గొన్న 17 కళాశాలల విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించారు. గుంతకల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు సోలార్ పవర్డ్ సిగ్నలింగ్ సిస్టమ్ అంశంపై తయారు చేసిన ప్రాజెక్టుకు ప్రథమ, రాయదుర్గం ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రదర్శించిన ఆర్గానిక్ లోడ్ క్యారింగ్ ఎయిడ్ ఫర్ లేబర్ వర్క్‌కు ద్వితీయ బహుమతి లభించాయి. విజేతలకు అతిథులు బహుమతులు, మెమెంటోలు అందజేశ్వారు. ఈ కార్యక్రమానికి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు, అనంతపురం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సి.జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

శింగనమల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

నేటి నునంచి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవెన్యూ దసస్సులను నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు బ్రహ్మయ్య తెలిపారు. ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ 6వ తేదిన 9 నుంచి 5 గంటల వరకు లోలూరు గ్రామ సచివాలయం, 7వ తేది ఆకులేడు, 10వ తేది, పెద్ద జలాలపురం, 11న వెస్ట్ నర్సాపురం, కర్ణాటక పల్లి, 12న నిదనవాడ, 13న రాచేపల్లి, 17న పెరవలి, 18న జులా కాలువ, 19న గుడ్డేపల్లి, 20న సలకం చెరువు, 21న మట్లగొంది, 26న సోదనపల్లి, 27న ఆనందరావుపేట, 28న చీలేపల్లి, 31న కల్లుమడి, జనవరి 2వ తేది తరిమెల, 3న శింగనమల, 4న చక్రాయుపేట, 7న కొరివిపల్లి, 8న ఉల్లికల్లు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఈ సదస్సులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## విద్యార్థుల దాడిలో ఉపాధ్యాయుడు మృతిని తీవ్రంగా ఖండిస్తున్నాం

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి, జడ్పిహెచ్ఎస్ కొత్తపల్లి ఉ పాధ్యాయుడు ఏజాస్ (ఎస్ఎ పిఎస్)పై విద్యార్థులు మరణించేలా దాడి చేయడం, తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసే విషయం. విద్యార్థులు విలువలు, విచక్షణ లేకుండా గురువుపై (దైవం లాంటి వ్యక్తి) దాడి చేయడం సమాజానికి ఏ సందేశం అందిస్తుందన్నారు. తల్లిదండ్రుల పెంపక లోపమా, బాలల హక్కు అంటూ విద్యార్థులకు ఇస్తున్న స్వేచ్ఛనా, గురువులంటే విలువలేని నూతన పోకడలా, ఏది ఏమైనా ఇది హేయమైన చర్యగా భావిస్తూ, యావత్తు ఉపాధ్యాయ లోకం జాగ్రత్తగా ఉండాల్సిన ఘటన అని స్కూల్ అసిస్టెంట్ అసోషియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్ అన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరాలి



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఎస్పీ

కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కదిరి డిఎస్పీ శివనారాయణస్వామి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాలలో విద్యార్థినీలకు పట్టణ సిఐ బివి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో పోలీసు వారి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మానసిక ఒత్తిడికి గురి కాకుండా విద్యార్థులు ఇష్టపడిచదవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని డిఎస్పీ సూచించారు. సెల్‌ఫోన్ ప్రభావం, స్నేహితుల ప్రభావం, మాదక ద్రవ్యాల ప్రభావం, గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు తలెత్తితే డయల్ 100కి కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వంతో కుటుంబానికి భరోసా

కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



సభ్యత్వ నమోదు చేస్తున్న టిడిపి నాయకులు

తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కుటుంబానికి భరోసా ఉంటుందని టిడిపి మైనార్టీ నాయకులు తుమ్మల మహబూబ్‌బాషా, మాజీ కోఆప్షన్ మెంబర్ నిజాంవలి, బి.గోపినాథ్‌రెడ్డి నాయకులు ఖాది సాదిక్ వలిలు పేర్కొన్నారు. గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, పార్టీ ఇన్‌చార్జ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఆదేశాల మేరకు ఓడి చెరువు మ ండలంలోని వేమారెడ్డిపల్లిలో టిడిపి నాయకులు సభ్యత్వ నమోదును చేపట్టారు. ఇంటింటికీ తిరిగి సభ్యత్వం ద్వారా కలిగే ప్రయోజనాలను వారు వివరించి పార్టీ సభ్యత్వం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడతుతూ.. పుట్టపర్తి నియోజకవర్గంలోని ఓడి చెరువు మండలాన్ని టాప్ 1లో సభ్యత్వ నమోదులో నిలుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ నాయకులు పీట్ల సుధాకర్, ఫీల్ అసిస్టెంట్ మనోహర, స్థానిక నాయకులు జయరామ్, మహేష్‌లు పాల్గొన్నారు.

## ఆధార్ సెంటర్లను ప్రారంభించిన ఆర్డిఓ

కదిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



ఆధార్ సెంటర్‌ను పరిశీలిస్తున్న ఆర్డిఓ

పట్టణంలోని బాలికల ప్రభుత్వ పాఠశాలలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు విద్యార్థుల సౌకర్యార్థం, ఆపార్‌కార్డు, ఆధార్ సెంటర్లను కదిరి ఆర్డిఓ వివిఎస్ శర్మ గురువారం ప్రారంభించారు. గత 15 రోజుల నుంచి పట్టణంలో ఆధార్ సెంటర్లు తక్కువగా ఉండటంతో విద్యార్థుల తల్లిదండ్రులు నిత్యం ఆధార్ సెంటర్లకు వెళ్లి సర్వర్ పని చేయక ఇబ్బందులు పడుతుండేవారు. విద్యార్థుల, వారి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ దృష్టికి తసీఉకెళ్లడంతో ఎమ్మెల్యే స్పందించి అదనంగా మరికొన్ని సెంటర్లు ఏర్పాటు చేయాలని, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, తహశీల్దారుకు ఆదేశాలు జారీ చేశారు. అదనపు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసిన ఎమ్మెల్యేకు పట్టణ ప్రజలు నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సర్పంచును పరామర్శించిన నాయకులు

కూడేరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



చికిత్స పొందుతున్న సర్పంచు మీనుగ లలితమ్మ

కూడేరు గ్రామ పంచాయితీ సర్పంచు మీనుగల లలితమ్మ అనారోగ్యంతో అనంతపురం సర్వజన ప్రభుత్వ వైద్య శాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని తెలుగుదేశం పార్టీ నాయకులు, బిజెపి నాయకులు, విహెచ్‌పిఎస్, దళిత సంఘాల నాయకులు గురువారం ఆసుపత్రికి వెళ్లి ఆమె ఆరోగ్యం విషయాల్ని సర్పంచు భర్త చిన్న ఈశ్వరయ్యని అడిగి తెలుసుకున్న అనంతరం ఆమె త్వరగా కోలుకుంటుందని అధైర్య పడవద్దని ఈశ్వరయ్యకు దైర యంచెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు, బిజెపి ఉరవకొండ నియోజకవర్గం కన్వీనర్ కొనకొండ్ల రాజేష్, విహెచ్‌పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న, బిజెపి ఎస్సీ సెల్ నాయకులు ఇప్పేరు నాగరాజు, బిజెపి ఎస్టీ సెల్ మండల నాయకులు వెంకటేష్ న ఆయక్, దళిత నాయకులు దేవరాజ్, ఆటో ఎర్రిస్వామి, ఈశ్వరయ్య తదితరులు పాల్గొని వారిని పరామర్శించారు.

## బాల్య వివాహాలు చేస్తే శిక్షలు తప్పవు

- మహిళా శిశు సంక్షేమ శాఖ పిడి డాబిఎన్ శ్రీదేవి

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని ఒక గ్రామానికి సంబంధించిన 14 ఏళ్ల యువతికి బాల్య వివాహం చేస్తున్నారని ఒక అనామక కాలర్ చైల్డ్‌హెల్ప్‌లైన్‌కి రిపోర్ట్ చేయగా, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ బిఎన్.శ్రీదేవి ఆదేశాల మేరకు వెంటనే చైల్డ్‌లైన్ సిబ్బంది ఈ సమాచారాన్ని స్థానిక బాల్య వివాహ నిరోధక అధికారులకు తెలిపి వారి సమన్వయంతో సదరు గ్రామానికి వెళ్లి అందరి అధికారుల సహాయ సహకారాలతో బాల్య వివాహాన్ని నిలుపుదల చేయడం జరిగింది. బాల్య వివాహం నేరమని చట్ట ప్రకారం రెండు సంవత్సరాలలో జైలు శిక్ష లక్ష రూపాయలు జరిమానా బాల్య వివాహాన్ని చేసిన చేసుకున్న ప్రోత్సహించిన పాల్గొన్న సహాయ సహకారాలు అందించిన వారందరికీ ఉంటాయని బాల్య వివాహాన్ని రోజు అధికారులు బాలికల తల్లిదండ్రులకు, బంధువులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. రాప్తాడు సిఐ ఈ కేసుపై దర్యాప్తు చేస్తున్నారు.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

పుట్లూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పుట్లూరు మండలంలో శుక్రవారం నుండి జనవరి 7వతేదీ వరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహశీల్దార్ శేషారెడ్డి తెలిపారు. రెవెన్యూ సదస్సులకు సంబంధించి మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం అరకటవేముల, 7న సూరేపల్లి, 10న దోసలేడు, 11న చింతకుంట, 12న కందికాపుల, 13న మడుగుపల్లి, 17న చిన్నమల్లేపల్లి, 18న గాండ్లపాడు, 19న శనగల గూడూరు. 20న కోమటికుంట్ల, 21న గరుగుచింతలపల్లి, 27న పుట్లూరు. 28న చాలవేముల, జనవరి 2న కుమ్మనమల, 3న చెర్లోపల్లి, 4న వెల్లుట్ల, 7వతేదీ కడవకల్లు గ్రామంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నారు. ఇందులో స్మశానవాటికల భూములు, పట్టాదారుపాసుపుస్తకాలు, 1బి తదితర రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేష్‌ప్రసాద్, విఆర్‌ఒలు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుని మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి



నివాళులు అర్పిస్తున్న ఎస్‌టియు నేతలు

నంబులపూలకుంట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటిలోని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉర్దూ పాఠశాలలో పాఠశాల సహాయకుడిగా పని చేస్తున్న ఎజాస్ అహ్మద్ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరి ప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంతాప సభ నిర్వహించి సంఘీభావంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు ఎజాస్ అహ్మద్‌పై అదే పాఠశాలలో చదివే విద్యార్థులు దాడి చేయడం వల్ల ఉపాధ్యాయుడు చనిపోయాడన్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలిసిందన్నారు. ఈ దుర్ఘటనను జిల్లా శాఖ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. ఉపాధ్యాయుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంఘటనపై ప్రభుత్వం తక్షణం స్పందించి నిజానిజాలను వెలికి తీసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు శిరీష, శివయ్య, రమణానాయక్, గోవర్దన్‌రెడ్డి, రహీం, షఫీ, వెంకట రమణారెడ్డి, రమణయ్య, నాగేంద్ర, ఈశ్వర్‌రెడ్డి, జ్యోతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

## ఉపాధి పనుల్లో జరిగిన అవినీతిని నిగ్గు తేల్చాలి



తాసిల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఓబుళదేవరచెరువు, డిసెంబర్ 5, ప్రభాతవార

మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గడచిన 12 సంవత్సరాలలో ఉపాధి పనుల్లో జరిగిన భారీ అవినీతి నిగ్గు తేల్చాలని ఆ గ్రామ పంచాయతీ ప్రజలు గురువారం ఎంపీడీవో రాబర్ట్ విల్సన్, ఏపీవో సుధాకర్ కు వినతి పత్రం ఇచ్చారు. అక్కడ పని చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధి పనుల్లో భారీ అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని విచారణ జరిపి రికవరీ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు పిట్ట ఓబుల్ రెడ్డి, టిఎన్ టి యు సి నిజాం, సర్పంచ్ శంకర్ రెడ్డి, ఎంపిటీసీ శ్రీనివాసులు, గ్రామ ప్రజలు నారపరెడ్డి, రఘునాథ్ రెడ్డి, రాజారెడ్డి, వెంకటేష్, గంటా శ్రీనివాసులు, మిట్టపల్లి సుధాకర్, జెరిపిటి వెంకటరమణ, శివారెడ్డి పాల్గొన్నారు.

## శ్రీసాయినాథునికి పంచామృతాభిషేకాలు



యల్లనూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల ఎదురుగా నూతనంగా నిర్మించిన శ్రీషిరిడిసాయిబాబా ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం బాబాకు పంచామృతాభిషేకాలు, అర్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నహారతి, కాకడాహారతి తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని బాబాను దర్శించుకుని పూజలు చేశారు. సాయంత్రం పల్లకి సేవను ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

## మాలదారులకు భిక్ష ఏర్పాటు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త



మాలదారులకు భిక్ష వడ్డిస్తున్న రమేష్‌రెడ్డి

కార్తీకమాసం పురస్కరించుకుని శివమాల, అయ్యప్పస్వామి మాల ధరించిన మాలదారులకు వైకాపా రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి, ఆయన సోదరుడు కొనుదుల సురేష్‌రెడ్డిలు శివాలయం రోడ్డులోని శ్రీఅయ్యప్ప స్వామి ఆలయంలో భిక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారు. ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా మాలదారులకు భిక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. 41 రోజుల మండలదీక్షలో ప్రతి రోజు మధ్యాహ్నం మాలదారులకు భిక్ష ఏర్పాటు చేస్తున్నారు. భిక్ష ఏర్పాటు చేయడం పట్ల తాడిపత్రి పట్టణంలోని శివస్వాములు, అయ్యప్పస్వాములు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## వాహనదారులకు లైసెన్స్‌లు తప్పనిసరి

యల్లనూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త



వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

వాహనదారులకు లైసెన్స్‌లు తప్పనిసరి అని ఎస్ఐ శ్రీరామ్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని పాతపల్లి క్రాస్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు ఆర్‌సి, లైసెన్స్, హెల్మెట్ తప్పనిసరిగా వుండాలన్నారు. ఫోర్‌వీలర్ నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించా లన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ శంకర్‌నారాయణ, కానిస్టేబుల్ జన, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు

నల్లచెరువు, డిసెంబర్ 05 ప్రభాతవార్త



రవికుమార్

నల్లచెరువు మండలం లోని ఉన్నటువంటి రైతులకు సంబంధించిన అన్ని భూ సమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడునని తహసిల్దార్ రవికుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందరన్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గ్రామ స్థాయి భూములకు సంబంధించిన అన్ని సమస్యలను రెవెన్యూ సదస్సుల ద్వారా 6.12.2024 తేదీ నుండి 21.12.2024 తేదీ వరకు సంబందిత రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఫారెస్ట్ మరియు దేవాలయ శాఖలతో చెందిన అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సదర్శించి రెవెన్యూ సదస్సులలో పాల్గొంటారని సంబంధిత భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సదస్సులను రెవెన్యూ శాఖలతో పాటు మిగితా అర్జీలనుకూడా సంబంధిత శాఖలకు అర్జీలు పంపబడునని ఆయన తెలిపారు.

## కాలినడకతో శబరిమలకు పాదయాత్ర బయలుదేరిన అయ్యప్పస్వాములు.

సంఘీభావం తెలిపిన కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్‌రెడ్డి



నల్లచెరువు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

నల్లచెరువు మండలం మీదుగా ఎన్‌హెచ్ 42 రహదారి గుండా పులివెందుల మరియు కదిరి నియోజకవర్గ అయ్యప్ప భక్తులు శబరిమల అయ్యప్ప దర్శనమునకు పాదయాత్రతో పోవుచున్న సందర్భంగా కడప పార్లమెంట్ సభ్యులు వైయస్ అవినాష్‌రెడ్డి సంఘీభావం తెలిపారు. అయ్యప్ప భక్తులు పాదయాత్రతో స్వామివారిని దర్శించుకుని తిరిగి స్వగ్రామంనకు చేరుకోవాలని అయ్యప్ప కరుణ కటాక్షాలు భక్తులకు అందాలని తెలిపారు.

## ప్రపంచ నేల దినోత్సవం



సమావేశంలో మాట్లాడుతున్న అధికారి

తనకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త

తనకల్లు రైతు భరోసా కేంద్రంలో ప్రపంచ నేలదినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు.వ్యవసాయ ఆధికారి బి.శ్రీహరి నాయక్ మాట్లాడుతూ మానవాళికి ప్రకృతి ప్రసాదించిన సహ. వనరులల్లో నేల ఒకటి. నేల ఎన్నో రకాల సూక్ష్మజీవులకు ఆవాసాని కల్పిస్తుంది.కానీ ప్రస్తుతం పెరుగుతున్నా జనాభాకు తరుగుతున సహజ వనరులలో సరినడ ఆహారాన్ని ఉత్పత్తి చేసే క్రమంలో విచక్షణ రహతంగా చేపడుతున్న క్రమాంలో రాసయనిక యాజమాన్య పద్దతుల వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటోంది దీనివల్ల చాలా మంది పోషకలోపం వల్ల భాధపడుతున్నారు.కనుక ప్రతి రైతు నేల సంరక్షణకు సంబంధించిన విషయాలపై అవగాహన చేసుకొవ్వలన్నారు. వర్మి కంపోస్ట్ వంటి సేంద్రియ ఎరువులు వాడటం వలన నేల ఆరోగ్యంగా ఉంటుంది. తద్వారా తక్కువ ఖర్చు ఆదిక దిగుబడిని పొందవచ్చు అన్ని తెలిపారు. ఈ కార్యర్కమంలో గ్రామ పట్టు పరిశ్రమ శాఖ సహయకులు టీ.మహేష్,గ్రామ ఉద్యానవన శాఖ సహయకులు ఎన్.భార్గవి,రైతు స్థం నాయకులు శివన్న మరియు గ్రామరైతులు పాల్గొన్నారు.

## కాలినడకతో శబరి కొండకు పాదయాత్ర

తనకల్లు, డిసెంబర్ 05 ప్రభాతవార్త:



అయ్యప్ప భక్తులకు స్వాగతం పలుకుతున్న కొక్కంటి క్రాస్ అయ్యప్ప భక్తులు

స్వామియేశరణమయ్యప్ప అంటూ భక్తిశ్రద్దలతో అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజు దీక్ష చేస్తూ కాలినడకతో శబరిమలై కొండకు బయలుదేరిన అయ్యప్ప భక్తులు. ఈ సందరన్బంగా పులివెందుల నుండి అమ్మాపురం, కదిరి, నల్లచెరువు, పెద్దవెల్లంపల్లి నుండి దాదాపు 35 మంది శబరిమల యాత్రకు వెళుతుండగా కొక్కంటి క్రాస్ అయ్యప్ప భక్తులు నాగభూషణ, అశోక్, కిషోర్, అనీల్ వారికి స్వాగతం పలికి భజనలతో ఊరేగింపు నిర్వహించారు. దాదాపు 40,50,60 సంవత్సరాల వయసు కలిగిన స్వాములు పాదయాత్ర చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు, వారు దేవునిపై భారం వేసి బయలుదేరాని, వారికి అయ్యప్ప స్వామి చల్లగా ఆయురారోగ్యాలతో కాపాడాలని స్వాములు కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మలపల్లి శీను, ఓబులకొండ నల్లచెరువు మని చంద్ర, ఓబుల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, ప్రకాష్ జై చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ నేలల దినోత్సవంపై అవగాహన



అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని గూటిబయలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నేతలు దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తరగతి చదువుతున్న పిల్లలతో నేల ఆరోగ్యం కాపాడుకోవడం ఎలా అనే అంశంపై వ్యాసరచన పోటీ, క్విజ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది. పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆ గ్రామ సర్పంచుచే మెమెంటో కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేల పరీక్ష నేల ఆరోగ ్యం నేల సంరక్షణపై అవగాహన కార్యక్రమం, వ్యవసాయ సహాయ సంచాలకులు వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేల, నీరు వాతావరణం పరిరక్షణ బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఈ స్వభావాన్ని విద్యార్థి దశ నుంచే పిల్లందరూ నేర్చుకోవాలని లేకపోతే భవిష్యత్తులో ఆహార భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని తెలియజేశారు. శ్రీనాథ్‌రెడ్డి, వ్యవసాయ అధికారి భూసార పరీక్ష కేంద్రం అనంతపురం వారు మాట్లాడుతూ.. ప్రతి రైతు తన పొలంలో భూసార పరీక్షలు చేసుకుని తద్వారా భూమికి కావలసిన పోషకాలను సమకూర్చుకొని నేల సారవంతమైన వివిధ పంటల్లో అధిక దిగుబడులు పొందడానికి దోహదపడుతాయని తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి లోకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. నేలలు సంరక్షించుకోవడంపై వివిధ పద్దతులను విద్యార్థులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వై.విష్ణుమూర్తి, ప్రధాన ఉపాధ్యాయురాలు బి.శాంతమ్మ, ఆత్మ సిబ్బంది మౌలిక, ఆర్ఎస్కే సిబ్బంది సున్న భాష, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడి మీద జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

- ఎఫ్ఎపిటిఓ నేతలు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లా రాయచోటి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) కొత్తపల్లిలో విధి నిర్వహణలో ఉన్న భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎజాజ్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు మరణించడం చాలా బాధాకరం. వీరి మరణానికి క ఆరణమైనటువంటి వారిని కఠినంగా శిక్షించాలని, ఉపాధ్యాయ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని అనంతపురం ఎఫ్ఎపిటిఓ చైర్మన్, సెక్రెటరీ జనరల్ డిమాండ్ చేశారు. చిన్న పొరపాట్లకే ఉపాధ్యాయులను సస్పెండ్లు చేసి వేధించేటువంటి అధికారులు ఉపాధ్యాయుల మీద జరిగేటువంటి దాడులను ఎందుకు ఖండించలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎపిటిఓ చైర్మన్ సిరాజుద్దీన్, సెక్రెటరీ జనరల్ లింగమూర్తి, డిప్యూటీ సెక్రెటరీ జనరల్ ఎన్.రమణారెడ్డి, లింగమయ్య, డిప్యూటీ చైర్మన్ పురుషోత్తం, కె.వెంకటరత్నం, శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు నరసింహులు, ఎస్.రామాంజినేయులు, రవీంద్ర, రాయల్ వెంకటేష్, ఉపాధ్యాయులు చంద్రమోహన్, రాజశేఖర్, వెంకటరమణ, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 05-12-2024 PM 10:49 Page 1



## కనగానపల్లి, రామగిరి పోలీస్‌స్టేషన్లను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

రామగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న దృశ్యం

ధర్మవరం సబ్ డివిజన్ లోని సికెపల్లి కనగానపల్లి రామగిరి పోలీస్ స్టేషన్లను గురువారం జిల్లా ఎస్పీ వి.రత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌లోని రిసెప్షన్ కౌంటర్, రికార్డుల నిర్వహణ, లాకప్ గదులు పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. సిబ్బంది రోజువారి విధులు వారి పనితీరు తెలుసుకున్నారు. పెండింగ్ కేసులపై నిర్లక్ష్యం చేయకుండా సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాత్రి సమయాలలో ముమ్మరంగా పెట్రోలింగ్ చేయడంతోపాటు గస్తీలు ముమ్మరం చేసి చోరీల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. లాంగ్ పెండింగ్‌లో ఉన్న కేసుల పరిస్థితులను రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఎటువంటి కేసులు నమోదు అవుతున్నాయి, వాటిని ఏ విధంగా పరిష్కరించారు, ఇప్పటి వరకు ఎన్ని పరిష్కారం అయ్యాయని ఆరాతీశారు. గ్రామాల్లో పల్లె నిద్ర చేయడంతోపాటు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గ్రామ సందర్శనలు చేయాలన్నారు. ఎస్పీ వెంట ధర్మవరం డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ శ్రీధర్, ఎస్‌బిఎస్‌ఐ ప్రదీప్‌కుమార్, ఎస్‌ఐలు సుధాకర్ యాదవ్, రిజ్వాన్ సిబ్బంది ఉన్నారు.

## కళాశాల నూతన అధ్యక్షులుగా బి.గోవిందప్ప

### - ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులు



ఎన్నికైన కమిటీ అధ్యక్షున్ని సన్మానిస్తున్న దృశ్యం

అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అగళి కెజిఎ గుప్తా కళాశాల కమిటీ అధ్యక్షులుగా బి.గోవిందప్పను కమిటీ సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో పని చేసిన వీరన్న వయస్సు పై పడటంతో మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. నూతన అధ్యక్షులుతోపాటు నూతన కమిటీని కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. , మేనేజ్‌మెంట్ అడ్వైజరీ కమిటీ చైర్మన్ శివలింగప్ప, గౌరవాధ్యక్షులు కెవి.వెంకటేష్‌కుమార్, కార్యదర్శిగా శ్రీనివాస్‌మూర్తి, కోఆర్డినేటర్‌గా శివప్ప, పి.కల్లప్ప, ఉపాధ్యక్షులుగా హెచ్.దేవరాజు, బిసి కష్ణప్ప, జాయింట్ సెక్రెటరీగా అక్బర్ అలీఖాన్, కోశాధికారిగా ఎంజి.నారాయణప్ప, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా రవికుమార్, కరస్పాండెంట్‌గా హనుమంతరాయప్పలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షుఉల మాట్లాడుతూ.. కళాశాల అభజవృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అర్థాంతరంగా నిలిచిన భవన నిర్మాణాలను పూర్తి చేయిస్తామని తెలిపారు. కమిటీ సభ్యులు నన్ను ఏకగ్రీవంగాఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ నెల 30వ తేది దివంగత లక్షలు వీరన్నగారి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. క ళాశాల పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

## యువత మత్తు పదార్థాలకు బానిసలు కాకండి ..!

మడకశిర టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త ,



మత్తు పదార్థాలు అనర్థాలుపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మడకశిర నియోజకవర్గంలో యువతి ,యువకులు గంజాయి . సిగరెట్టు . గుట్కా లాంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకండి అంటూ గురువారం సాయత్రం మడకశిర వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థిని ,విద్యార్థులకు డీఎస్పీ వెంకటేశ్వర్లు . అర్బన్ సీఐ.రాగిరి రామయ్య సూచించారు . జిల్లా ఎస్పీ రత్న ఐపీఎస్ ఆదేశాల మేరకు పెనుగొండ డిఎస్పి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సి.ఐ రాగిరి రామయ్య సమక్షంలో పలు అంశాలపై పోలీసులు విద్యార్థిని ఖి విద్యార్థులకు చైతన్యం చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ: ప్రధానంగా గంజాయి, తదితర మత్తు పదార్థాలు వాడకం వల్ల కలిగే దుష్పరిణామాలు గురించి వివరించారు. అంతేకాకుండా... పోక్సో యాక్టు, పిల్లల భద్రత, బాల్య వివాహాలుఅనర్థాలు, ఈవ్ టీజింగ్, డయల్ 100, రహదారి భద్రత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సోషల్ మీడియా , సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థిని , విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి . ఉపాధ్యాయులు . విద్యార్థులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కార దిశగా రెవిన్యూ సదస్సులు నిర్వహించండి

### -నేటి నుండే సదస్సులు ప్రారంభం ఆర్ డి ఓ ఆనంద్ కుమార్

పెనుకొండ డిసెంబర్ 5 ప్రభాతవార్త




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డిఓ ఆనంద్ కుమార్

రెవిన్యూ డివిజన్ వ్యాప్తంగా నేటి నుండి జనవరి 8వ తేదీ వరకు భూ వివాదాల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆర్డీవో ఆనంద్ కుమార్ తెలిపార. గురువారం పట్టణంలో ఆర్డీవో కార్యాలయంలో జరిగిన రెవెన్యూ సదస్సుల సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు గ్రామస్థాయిలో భూతగాదాలు, రీ సర్వే అవకతవకలకు పరిష్కారాలు చూపాలన్నారు సదస్సులలోఎమ్మార్వో, ఆర్ఐ, వీఆర్ఓ, మండల సర్వేయర్, ఇతర ప్రభుత్వ శాఖ లఅధికారులు తప్పక హాజరు కావాలన్నారుప్రతి మండలానికి డిప్యూటీ కలెక్టర్ పర్యవేక్షణాధికారిగా వ్యవహరించాలన్నారు గ్రామ సభల ద్వారా భూసమస్యలుపరిష్కరించడమే లక్ష్యంగా సదస్సులు నిర్వహించాలన్నారు సమావేశంలో డివిజన్‌పరిధిలోని తహసిల్దార్లుడిప్యూటీ తహసీల్దారులు మండల సర్వేలు ఇతర ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## కొత్తతిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకొన్న శిల్పి

మడకశిర డిసెంబర్ 05 ప్రభాతవార్త:



దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయిస్తున్న శిల్పి గోపి

నియోజకవర్గంలోని రోళ్ల మండలం కొత్తతిరుపతి (హొట్టేబెట్ట) లోని శ్రీదేవి, శ్రీగోదాదేవి సమేత శ్రీవెంకటేశ్వరస్వామిని శిల్పి గోపి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయించారు. ఆశిల్పి ఆదేవదేవుళ్ళు శ్రీదేవి శ్రీగోదాదేవి శ్రీ వెంకటేశ్వర స్వామి నిలువెత్తు విగ్రహాలను ఎంతోసుందరంగా, అపురూపంగా, సాక్షాత్తు స్వామి వారే ఇక్కడ వెలిసారా అనుకునేలా అద్భుతంగా స్వామి వారిని తీర్చిదిద్దిన తిరుపతి కి చెందిన విగ్రహాల శిల్పి గోపి తన కుటుంబ సభ్యులతో స్వామి వారిని దర్శించి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. అర్చకులు శిల్పికి వారి కుటుంబసభ్యులకు తీర్థ ప్రసాదాలను ఇచ్చి ఘనంగా సన్మానించారు.

## లేబర్ ఆఫీసును ధర్మవరంకు మార్చండి

బత్తలపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త



కార్మిక మంత్రికి వినతి పత్రం అందజేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

అసిస్టెంట్ లేబర్ ఆఫీసును కొత్తచెరువు నుంచి ధర్మవరంకు మార్చాలని రాష్ట్ర కార్మిక శాఖామంత్రి. వాసంశెట్టి సుభాష్ ను భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రామక్రిష్ణ, బీఎంఎస్ జిల్లా నాయకులు చెన్నకేశవులు కోరారు. గురువారం జిల్లా పర్యటనకు విచ్చేసిన కార్మిక శాఖ మంత్రిని ఉమ్మడి అనంతపురం జిల్లాకు చెందిన కార్మిక సంఘాల నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ ధర్మవరంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీసు ధర్మవరంలో ఉన్నప్పుడు కనగానపల్లి, రామగిరి. బత్తలపల్లి, తాడిమర్రి, ధర్మవరం మండలాల్లోని కార్మికులందరికీ అనుకూలంగా ఉండేదన్నారు. దీనిని కొత్తచెరువుకు మార్చినందు వల్ల భవన నిర్మాణ కార్మికులందరూ చాలా ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. 30వేల మంది కార్మికులు ప్రతినిత్యం లేబర్ కార్డులు రెన్యూవల్, క్లైయిమ్స్ కొరకు ఇబ్బంది పడుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని మునుపు ఉన్నవిదంగా అసిస్టెంట్ లేబర్ ఆఫీసును కొత్తచెరువు నుంచి తిరిగి దర్మవరంకు మార్చాలని, సంబంధిత అధికారులకు ఉత్తర్వులు ఇవ్వాలని ఉమ్మడి జిల్లాకు చెందిన కార్మిక సంఘాల నాయకులు ఆయనను కలిసి కోరేమన్నారు. మంత్రిని కలిసిన వారిలో దర్మవరం నియోజకవర్గ అధ్యక్షులు ముక్తం ఈశ్వరయ్య, బత్తలపల్లి మండల ప్రసిడెంట్ గోగుల శివశంకరయ్య, ముక్తం మణిదీప్ తో పాటు పలువురు కార్మికులు ఉన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ టీం

చెన్నేకొత్తపల్లి, డిశంబర్ 05 ప్రభాతవార్త



విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

మండల పరిధి లోని ముష్టికోవెల గ్రామంలో, నిర్వహిస్తున్న, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ను గురువారం, జిల్లా, టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా స్కూలుకు వచ్చు కౌమార బాలికలకు అలాగే స్కూల్ బయట ఉన్న కౌమర బాలికలకు రక్తహీనత పరీక్షలు నిర్వహించినారు. అలాగే గర్భవతులకు, బాలింతలకు, చిన్నారులకు అందించే వ్యాధి నిరోధక టీకాల పుస్తకాలను రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా టాస్క్ ఫోర్స్ టీం సభ్యులైన స్టాటికల్ ఆఫీసర్ కళాధర్ , ,దీళీశి సుబ్బారావు, అలాగే మండల వైద్యాధికారులు డాక్టర్ సరిత మేడం, డాక్టర్ రవి నాయక్ సర్, పీహెచ్ పద్మావతి, హెల్త్ సూపర్వైజర్ వెంకటనారాయణ, హెల్త్ అసిస్టెంట్ వెంకటేష్, సచివాలయం ఏఎన్ఎం కుమారి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సికెపల్లి,పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ రత్న

చ్నెన్నేకొత్తపల్లి, డిశంబర్, 05 ప్రభాతవార్త



రికార్డులు పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

మండల కేంద్రమైన చెన్నె కొత్తపల్లి పోలీస్ స్టేషన్ ను గురువారం, జిల్లా ఎస్పీ రత్న ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా, ఆమె.పలు రికార్డులను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ఆమె, పోలీసులను ఆదేశించారు,ప్రధానంగా స్టేషన్ ఆవరణంలో, ప్రధాన కూడళ్లలోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు అదేవిధంగా, నాగసముద్రం గేట్, ప్రాంతంలో,ఔట్ పోస్టను ప్రారంభించి అక్కడ పోలీసులను నియమించా లని సూచించారు ఎస్పీ, మెంట ధర్మవరం డిఎస్పి, శ్రీనివాసులు, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్, ఉన్నారు.

## రాజనహళ్లి వాల్మీకి పీఠం జాతరకు తరలిరండి

మడకశిర డిసెంబర్ 05 ప్రభాతవార్త:




స్వామి వారిని సన్మానిస్తున్న వాల్మీకి కులస్తులు

పట్టణంలో శ్రీ కొల్లాపురమ్మ దేవస్థానంలో శ్రీ శ్రీ శ్రీ ప్రసన్నానంద స్వామీజీ గారు విచ్చేసి కర్ణాటక హరిహర క్షేత్రం వాల్మీకి పీఠం రాజనహళ్లి లో జరుగు జాతరకు యాన్మంది వాల్మీకులను ఆహ్వానించారు. వాల్మీకి కులస్తులందరు అధిక సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి సంఘం అధ్యక్షులు మోహన్ కుమార్ మరియు పట్టణంలో ని వాల్మీకి కులస్తులందరు పాల్గొని గోడపత్రికలను ఆవిష్కరించి అమ్మవారికి ప్రత్యేక పూజలను జరిపించారు. అనంతరం స్వామివారిని ఘనంగా సన్మానించారు.

## ప్రధానోపాధ్యాయిని సస్పెన్షన్ ను ఉపసంహరించండి-ఎస్ టి యు

కొత్తచెరువు డిసెంబర్ 5 ప్రభాతవార్త



ప్రధానోపాధ్యాయులు సస్పెన్షన్ ఎత్తివేయాలని ఏడి నాగరాజుకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

మడకశిర మండలం అమిదాల గొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి చేతన్ ను, వరుసకు మేనమామ విరామ సమయంలో వచ్చి బాలుడుని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన కు పాఠశాల బీటీ జాబేజ్ బాధితున్ని చేస్తూ సస్పెండ్ చేయడం తగదని ,అలాగే వ్యాయమ ఉపాధ్యాయురాలు ప్రసూన కి షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని ఎస్టియు (శీగిగి ) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు హరిప్రసాద్‌రెడ్డి, కోనంకి చంద్రశేఖర్ ఆ సంఘ నాయకులు తీవ్రంగా ఖండించింది. హెచ్‌ఎం సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏడి నాగరాజుకి బుధవారం యుటిఎఫ్ సంఘ నాయకులు వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ సబ్జెక్ట్‌టీచర్లు కొరతఉన్న పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించి బోధనకు ఆటంకం కాకుండా చూడాలన్నారు పాఠశాలలో సిలబస్ పూర్తి కా నందున 100 రోజుల ప్రణాళికకు స్థానిక పరిస్థితులకు అనుగుణంగా మినహాయింపు ఇవ్వాలన్నారు ఉమ్మడి జిల్లాలో వాయిదా పడిన ఇంగ్లీష్ సబ్జెక్టు పదోన్నతులు వెంటనే చేపట్టాలన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ టి యు కార్యదర్శి గోపాల్ నాయక్ రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రనాథ్ జిల్లా కార్యదర్శి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల ముఖ్య ఉద్దేశం

### -నేటి నుంచి జనవరి 8 వరకు గ్రామాల్లో సదస్సులు

### -ఉరవకొండ మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా

గ్రామస్థాయిలో భూములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలన్న ప్రాధమిక లక్ష్యంతో ఈనెల 6వ తేదీ నుండి 2025 జనవరి 8వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతోందని మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి భూ ఆక్రమణలు, సెక్షన్-22ఎ తారుమారును సక్రమంగా, ముందస్తు సమాచారంతో ప్రభావితమైన వారి గురించి నిర్దిష్ట సూచనలతో భూమి సంబంధిత సమస్యలు ఉన్న వ్యక్తులందరి నుండి ప్రాతినిద్యాలను పొందుతారన్నారు. గ్రామస్థాయిలో పిటీషన్లను స్వీకరించడం, పరిష్కరించడానికి పిర్యాదుల పరిష్కార పోర్టల్‌లో ఆర్‌టీజీఎస్ రూపొందించిన ప్రత్యేక విండోలో అన్ని పిటీషన్లను ఆన్‌లైన్‌లోకి నమోదు చేయబడుతాయన్నారు. గ్రామ డైగ్లట్, అడంగల్, ప్రస్తుత ఫసలీ, 1బి రిజిస్టర్, గవర్నమెంట్ ల్యాండ్స్ రిజిస్టర్, పీఓబీ, గ్రామ పటంతో పాటు అధికారులు గ్రామాలకు వస్తారన్నారు. ఈనెల 6న కోనాపురం, వెలిగొండలో, 10న ఇంద్రావతి, మోపిడిలో 12న రేణిమాకులపల్లి, నింబగల్లులో 18న షేక్షానుపల్లి, రాచెర్లలో 19న పెన్నహోబిళం, లత్తవరం, లత్తవరం తండాలో 20న బూదగవి, రాయంపల్లిలో 24న వ్యాసాపురం, నెరమెట్లలో 26న పెద్దముష్టూరు, చిన్నముష్టూరులో, 28న ఆమిద్యాలలో, 31న రాకెట్లలో జరుగుతుందన్నారు. 2025 జనవరి 3న పెద్దకౌకుంట్లలో, 5న వై.రాంపురంలో, మైలారంపల్లిలో 8న ఉరవకొండలో గ్రామ సభలు జరుగుతాయని వివరించారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషా కోరారు.

## సుబ్రహ్మణ్యేశ్వరస్వామికు అష్టోత్తర జలాభిషేకం

### -భక్తిశ్రద్ధలతో సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త





108 పచ్చి టెంకాయల జలంతో అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం
పత్యేక అలంకరణలో స్వామివారి మూలవిరాట్

పట్టణంలోని స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో జరుగుతున్న స్వామివారి షష్టి ఉత్సవాల్లో భాగంగా స్వస్తిశ్రీ క్రోదినామ సంవత్సరం మార్గశిర శుద్ధ చవితి గురువారం స్వామివారి మూలవిరాట్‌కు అష్టోత్తర 108 పచ్చి టెంకాయల జలములతో అభిషేకం నిర్వహించారు. అనంతరం లక్ష్మీనారాయణ హోమం, సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం వైభవంగా నిర్వహించి మహా మంగళహారతి కార్యక్రమాలు జరిపారు. సాయంత్రం వాచ్ నిశ్చితార్థము, నవనాగపూజ, కుంకుమార్చన, అష్టావధాన సేవ, మహా మంగళ హారతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా పూజా కార్యక్రమాలు ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, పి.శివకుమారశర్మ, కార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ ఆధ్వర్యంలో జరుగగా వందలాది మంది భక్తులు పూజల్లో పాల్గొన్నారు. శుక్రవారం స్వామివారికి 108 లీటర్ల పాలతో శత రుద్రాభిషేకం, స్వామివారి కళ్యాణానికి లగ్నపత్రిక తదితర పూజా కార్యక్రమాలు కొనసాగుతాయని అర్చకులు తెలిపారు.

## అయ్యప్పస్వామి ఆలయంలో మాలదారులకు అన్నదానం

### -నిత్యవసరాలను అందించిన దాతలు

ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త



అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో దాతల సహకారంతో అయ్యప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం (బిక్ష) కొనసాగుతోంది. గురువారం జరిగిన అన్నదానానికి స్వామివారి బెలుగుప్ప తహశీల్దార్ కారా ్యలయంలో జూనియర్ సహాయకులుగా పనిచేస్తున్న నాగముని, శిరీష దంపతుల ఆధ్వర్యంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆలయ అన్నదాన సేవా సమితి బాధ్యులు, పంచాయతీరాజ్ మడకశిర డీఈఈ యం.వెంకటేసులు మాట్లాడుతూ నిత్యన్నదాన కార్యక్రమానికి కూరగాయలను నున్నా బాలాజీ, ఆకుకూరలను మీనుగ లాలుస్వామి, పెరుగును లక్ష్మి మిల్క్ డైరీ మారుతి, పాలను శ్రీజ డీలర్ అందించారని వివరించారు.

## రెవెన్యూ సదస్సుల షెడ్యూల్లో మార్పు

బత్తలపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ స్వర్ణలత పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ డిశంబర్ 6వ తేదీ నుంచి 20వ తేదీ వరకు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదట ప్రకటించిన షెడ్యూల్ లో మార్పులు జరిగాయన్నారు. 6వ తేదీన మాల్యవంతం. 10న డి. చెర్లోపల్లి, 11న దంపెట్ల, 12న బత్తలపల్లి, 13న ఈదుల ముష్టూరు, రాఘవంపల్లి, 17న గరిశలపల్లి, 18న ఓబుళాపురం, 19న సంగాల, 20న అప్పరాచెరువు. చెన్నరాయపట్నం రెవెన్యూ గ్రామాలలోని సచివాలయాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సదస్సులలో రైతులు తమ సమస్యలను ఆర్జీ ద్వారా తెలియజేయాలన్నారు. అంతేకాక అర్జీ తో పాటు ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్ను తప్పనిసరిగా అందజేయాలని ఆమె కోరారు.

## ప్రభాతవార్త కథనానికి స్పందన

ధర్మవరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త




వార్తలో ప్రచురితమైన కథనం

వార్త కథనానికి ఎట్టకేలకు మెప్మా జిల్లా ఉన్నతాధికారులు స్పందించారు. గురువారం వార్త జాతీయ దినపత్రికలో ధర్మవరంలో మెప్మా మాయాజాలం పేరుతో కథనాన్ని ప్రచురించడం జరిగింది. జిల్లా అధికారులు వార్త పత్రికలో వచ్చిన కథనానికి స్పందించి విచారణ చేపడుతామని అందులో అధికారుల అవినీతి జరిగినట్లు వాస్తవాలు బయటపడితే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని ధర్మవరం మున్సిపల్ కార్యాలయానికి సర్క్యులర్‌ని మెయిల్ ద్వారా పంపినట్లు సిబ్బంది తెలిపారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వ పరిపాలనలో అధికారులు చాకచక్యంగా పనులు చేసుకునేందుకు కూటమిలోని ఇవతలి పార్టీ నాయకుడితో అవతల పార్టీ నాయకుడుపై చెప్పి అధికారులు చాకచక్యంగా వారి సొంత అవినీతి కార్యక్రమాలు భారీగా చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధర్మవరం మెప్మాలో అవినీతి అధికారుల పాత్రపై మరిన్ని ఆధారాలతో మరిన్ని కథనాలు వార్త దినపత్రిక మీ ముందు ఉంచే ప్రయత్నం చేస్తోంది. వచ్చే సంచికలో పూర్తి వివరాల కథనాలతో ధర్మవరం మెప్మా అధికారుల అవినీతి పాత్ర మీ ముందు ఉంచుతుంది.

## భక్తులకు తాగునీటి కోసం బోరు ఏర్పాటు

కనగానపల్లి డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పురాతన ఆలయమై నశ్రీ తిరుమలరాయుడు స్వామి దేవస్థానమునకు భక్తులకు దాహార్తి తీర్చేందుకు ప్రభుత్వ నిధులతో బోరు వేయించారు. అందులో నీరు పుష్కలంగా పడడంతో తాగునీటి బోరు ఏర్పాటు చేశారు.కాగా గురువారం ఆర్డబ్ల్యూఎస్ డి ఈ సంతానప్ప, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బాబా ఫక్రుద్దీన్ లు సందర్శించి తాగునీటి బోరును అలాగే పైప్ లైన్ సిస్టం పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భాస్కర్, శిజూలీ మండల కోఆర్డినేటర్ తిరుపాల్, ఆలయ కమిటీ సభ్యులు వీర నారాయణ, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

రామగిరి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండలంలో శుక్రవారం ఈ నెల 24న రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఇన్‌చార్జ్ తహశీల్దార్ నరేష్‌బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 6న రామగిరిలో, 10న నసనకోటలో, 11న పేరూరు, 12న ఎంసిపల్లి, 13న కొండాపురం, 17న మక్కినవారిపల్లి, 18న శేషంపల్లి, 19న గంతిమర్రి, 20న కుంటిమద్ది, 24న పోలేపల్లిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు తమ భూములకు సంబంధజంచి సమస్యలుంటే ఈ సదస్సులు ఉపయోగపడుతాయన్నారు.

## చెరువు వేలం

అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో ఉన్న అతి పెద్ద చెరువు వేలం పాటను 6వ తేది శుక్రవారం నిర్వహించనున్నట్లు కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. చెరువులో చేపల పెంపకానికి వేలం వేయనున్నటు తెలిపారు. చెరువులో చేపల పంపకం వేలం పాటలో పాల్గొనే వారు రూ.5వేలు దరావత్తు చెల్లించాలన్నారు. అదే విధంగా శుక్రవారం చింతతోపు వేలం పాటను కూడా నిర్వహించనున్నట్లు కార్యదర్శి రంగనాథ్ తెలిపారు. చింత వేలం పాటలో పాల్గొనేవారు 3వేలు దరావత్తు చెల్లించాలన్నారు. వేలం పాట పూర్తి అయిన తర్వాత సగం డబ్బును చెల్లించాలని తెలిపారు.

## ఫుట్బాల్ జాతీయస్థాయి పోటీలకు మంగళకర విద్యార్థి ఎంపిక

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థి జాతీయస్థాయి ఫుట్బాల్‌పోటీలకు ఎంపికయ్యాడు. డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న భరత్ కుమార్ ఎస్కే యూనివర్సిటీ తరఫున ఈ పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ పోటీలు చండీగఢ్ లోని పంజాబ్ యూనివర్సిటీలో రగ్బ ఆల్ ఇండియా యూనివర్సిటీ తరఫున ఈ విద్యార్థి ఆడనున్నాడు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల మంగళకర విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ ఆర్య ప్రకాష్, ఏవో జయచంద్ర రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ రమేష్ బాబు, పిటి శ్రీనివాసులు అధ్యాపక బృందం విద్యార్థు హర్షం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులుగా ఎం.తిమ్మారెడ్డి

గుంతకల్లు, డిసెంబర్ 5 పభాతవార్త



ఎం.తిమ్మారెడ్డి

కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షులుగా పట్టణానికి చెందిన ఎం.తిమ్మారెడ్డి ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఆయన పార్టీ జిల్లా అధ్యక్షులు మధుసూదన్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రాన్ని అందుకున్నారు. పార్టీ సీనియర్ నాయకులుగా వున్న తిమ్మారెడ్డి పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ గుర్తింపు తెచ్చుకున్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిలరెడ్డిలకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియచేశారు. పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఇదిలా వుండగా ఉపాధ్యక్షులుగా గుల్ఫరోజ్‌జిలాన్, జనరల్ సెక్రటరీగా షేక్‌మహబూబ్‌బాష, మైనార్టీ అధ్యక్షులుగా షేక్‌ఇస్మాయిల్, మండల అధ్యక్షులు బోయ చంద్రశేఖర్, మైనార్టీ అధ్యక్షులు నబీరసూల్ ఎంపికయ్యారు.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

గోరంట్ల, డిసెంబర్ 5 పభాతవార్త



తహశీల్దార్ మారుతిప్రసాద్

గోరంట్ల మండలంలోని 20 పంచాయతీల పరిధిలో శుక్రవారం నుండి ఈ నెల 31వతేదీ వరకు 11 విడతలుగా రెవెన్యూ పంచాయతీల వారిగా రెవెన్యూ సదస్సులను ఆయా పంచాయతీ కేంద్రాల్లోని సచివాలయాల్లో నిర్వహించనున్నట్లు తహశీల్దార్ మారుతిప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6న ఎగువగంగంపల్లి, 10న వానవోలు, బయన్నకుంటపల్లి, 12న గౌనివారిపల్లి, జక్కసముద్రం, 13న కమ్మవారిపల్లి, 17న మందలపల్లి, జోకులదిన్నె, బోయలపల్లి, 19న మల్లాపల్లి, బూగానపల్లి, 20న పాలసముద్రం, రాగిమేకలపల్లి, ఓబులాపురం, దేవుళచెరువు, 24న వడిగేపల్లి, 26న బూదిలి, 27న గోరంట్ల, 31న పులేరు, మరెడ్డిపల్లి పంచాయతీల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

## మహిళపై దాడి కేసులో నిందితుడు అరెస్ట్

గుత్తి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణంలోని నాజియా అనే మహిళపై కత్తితో దాడికి పాల్పడిన సంఘటనకు సంబంధించి నిందితుడు దాదాఖలందర్‌ను గురువారం అరెస్ట్ చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు. పాత కక్షలు మనసులో వుంచుకుని కక్ష పెంచుకుని నిందితుడు ఆమెపై ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడని సిఐ తెలిపారు. నిందితున్ని కోర్టుకు హాజరుపరుచగా రిమాండ్‌కు ఆదేశించినట్లు సిఐ పేర్కొన్నారు.

09ATP27_09ATP27.qxd 05-12-2024 PM 10:51 Page 1



## మండలంలో నిర్వహించే రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయండి

**అగళి, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కలెక్టర్ ఆదేశాల మేరకు అగళి మండలంలో రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహాశీల్దారు సుబ్బారావు తెలిపారు. 6-12 నుంచి 28-12 వరకు ఆయా గ్రామాలలో రెవెన్యూ గ్రామ సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. మండలంలోని ప్రజలకు తెలియజేయడం ఏమనగా భూ సమస్యలతోపాటు ఇతర సమస్యలను తెలియజేయవచ్చు అన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల దాకా సదస్సులను నిర్వహించనున్నట్లు తెలిపారు. రావుడి పంచాయితీలో 6-12-2024న సచివాలయం వద్ద నిర్వహించనున్నట్లు తె లిపారు. మధూడి పంచాయితీలో 7-12-2024న, నర్సాంబూది పంచాయితీలో 10-12-2024, ఇనగూరు పంచాయితీలో 11న, పి.బ్యాడిగెర పంచాయితీలో 12న హెచ్‌డి హాళజ్జ పంచాయితీలో 13న, కోడిల్లి పంచాయితీలో 17న రెవెన్యూ దసస్సున నిర్వహించనున్నటు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని రైతు సోదరులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఉరవకొండలో పుష్ప-2 సినిమా టికెట్టు ధరలకు రెక్కలు..!

**-నిబంధనలకు విరుద్ధంగా ఫ్యాన్స్ షో నిర్వహించిన ప్రదర్శకులు**

**-సినిమా టికెట్టు ధర తొలిరోజు ఏకంగా రూ.500కు పెంపు**

**-అన్నీ తెలిసినా పట్టించుకోని రెవెన్యూ అధికారులు**

**ఉరవకొండ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కొత్త సినిమా రిలీజ్ అయ్యిందంటేచాలు ఉరవకొండలో ప్రేక్షకులు నిలువు దోపిడికి గురవుతున్నారు. అభిమాన హీరో సినిమాను అందరికంటే తామే ముందు చూడాలన్న వారి ఆత్రుత, అభిమానాన్ని అడ్డుపెట్టుకొని సినిమా ప్రదర్శకులు వారి జేబులకు చిల్లులు పెడుతున్నారు. పట్టణంలోని రెండు సినిమా హాళ్లలో గురువారం తెలుగు సినిమా అగ్ర హీరో అల్లు అర్జున్ నటించిన పుష్ప-2 సినిమా విడుదల కాగా టికెట్టు ధరలకు రెక్కలొచ్చాయి. నిబంధనలకు విరుద్ధంగా ప్రదర్శనకు తొలిరోజు ఉదయం ప్రత్యేకంగా ఫ్యాన్స్ షో నిర్వహించి టికెట్టు ధరను ఏకంగా 500 రూపాయలకు పెంచి సొమ్ము చేసుకోవడంతో ప్రేక్షకులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనల మేరకు ఉరవకొండలో సినిమా టికెట్టు ధర 50 రూపాయలుగా ఉండగా ఏకంగా పదింతలు ధర పెంచి ప్రేక్షకులను ప్రదర్శకులు నిలువు దోపిడి చేస్తున్నా ఇదేమి ప్రశ్నించేవారు లేకపోవడంపై అభిమానులు మండిపడుతున్నారు. ఎప్పుడు అగ్ర హీరోలు నటించిన కొత్త సినిమాలు విడుదలైన ప్రతిసారీ ఉరవకొండలో ఈ దోపిడి కొనసాగుతుండగా తమ జేబులకు చిల్లులు పడుతున్నాయని నిలువరించాల్సిన రెవెన్యూశాఖ అధికారులు ఇదేమని ప్రశ్నించడం లేదని అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సినిమా హాళ్లలో సౌకర్యాలు కూడా అంతంతమాత్రమే ఉన్నాయని వాపోతున్నారు. ఇదేమని ప్రశ్నిస్తే ఇక్కడింతే నీకిష్టమైతే టికెట్టుకొని సినిమా చూసి వెళ్లని సిబ్బంది దౌర్జన్యంగా మాట్లాడుతున్నారని వాపోతున్నారు. అధికారులు నిద్ర మత్తు వీడి సినిమా టికెట్టు ధరలపైన, సినిమా హాళ్లలో సౌకర్యాలపైన స్పందిస్తారో లేదో వేచి చూడాల్సి ఉంది.

## అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించాలి

**గుంతకల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



గుమ్మనూరు నారాయణస్వామికి వినతిపత్రం అందచేస్తున్న దళిత సంఘాల నాయకులు

పట్టణంలోని కసాపురం రోడ్డులో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవన నిర్మాణానికి సహకరించాలని కోరుతూ దళిత మహాసభ కార్యదర్శి కత్తి నాగయ్య ఆధ్వర్యంలో గురువారం ఎస్‌సి సెల్ నాయకులు టిడిపి నాయకులు గుమ్మనూరు నారాయణస్వామికి వినతిపత్రం అందచేశారు. ఇప్పటికే 77 లక్షలతో భవన నిర్మాణం కోసం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించడం జరిగిందని ఆయన తెలిపారన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చొరవతో నిధులు మంజూరయ్యేలా చూస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతిపత్రం అందచేసిన వారిలో జింకల జగన్నాథ్, చికెన్ జగన్, నగరడోన్ రవి, వైటిచెరువు విజయ్, వీరేష్, ఆనంద్, తదితరులు వున్నారు.

## హైవేలో ఆక్సిడెంట్ - ఢీ కొట్టి పరారైన బొలెరో

**- పాలసముద్రంకు చెందిన కోడిగుడ్ల వ్యాపారి మధు అక్కడికక్కడే మృతి**

**గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



అక్కడికక్కడే మృతి చెందిన మధు

మండలంలోని 44వ జాతీయ రహదారి పాలసముద్రం క్రాస్ వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పాలసముద్రం గ్రామానికి చెందిన కోడిగుడ్ల వ్యాపారి మధు (19) అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. మధు హైవే దాటుతుండగా బాగేపల్లి వైపు నుండి పెనుకొండ వైపు వెళుతున్న బొలెరో వాహనం ఒక్కసారిగా మధు మోటర్‌సైకిల్‌ను ఢీ కొని కొంతదూరం ఈడ్చుకుపోవడంతో మధు తీవ్రంగా గాయపడ్డాడు. అయితే ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం ఆగకుండా పెనుగొండ వైపు దౌడ్ తీసింది. సమాచారం తెలుసుకున్న గోరంట్ల సిఐ శేఖర్ సోమందేపల్లి పోలీసులను అలర్ట్ చేశారు. అయితే ఆ ప్రాంతం నుండి సైతం ఆ వాహనం పరారై సోమందేపల్లి పెనుకొండ మధ్య ప్రాంతంలో డ్రైవర్ వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి పరారైనట్లు సిఐ శేఖర్ తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## కర్ణాటక మద్యం స్వాధీనం

**పుట్టపర్తి, డిసెంబర్ 05, ప్రభాతవార్త**

మండల పరిధిలో అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఉమ్మడి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పుట్టపర్తి ఇన్స్పెక్టర్, సబ్‌ఇన్స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి పుటపర్తి మండలంలో రాచువారి పల్లి క్రాస్ వద్ద నిర్వహించిన దాడులలో రాజు అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అతని వద్ద నుండి హీరో ప్యాషన్ ప్రో ఒక ద్విచక్రవాహనం,ఎపి02 బిఎల్ 0204, 60 డిప్స్ కర్ణాటక మద్యం టెట్రా ప్యాకెట్‌లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ దాడులలో ఇన్‌స్పెక్టర్ బి. నాగరాజు, సబ్‌ఇన్స్పెక్టర్ ఉమామనోహర్ రాజు, సిబ ంది పాల్గొన్నారు.



స్వాధీనం చేసుకున్న ద్విచక్రవాహనం, మద్యంతో ఎక్సైజ్ అధికారులు

## అసంక్రమిత వ్యాదులు మరియు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము పరిశీలించిన అధికారులు

**సత్యసాయి జిల్లా వైద్యము డిసెంబర్ 5 ప్రభాతవార్త**



అంగన్వాడిలో పిల్లలకి ఇచ్చిన పౌష్టికాహారాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

అసంక్రమిత వ్యాదుల సర్వే మరియు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమములో బాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రము పుట్టపర్తి పరిది లోని నిడిమామిడి ను గురువారము శ్రీ సత్య సాయి జిల్లా ఉప జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సునీల్, ఎన్ సి డి మరియు ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత , వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న ఆధ్వర్యములో జరుగు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమము నందు ప్రజలకు అందించు సేవలను, పరీక్షలు, చికిత్స ను పరిశీలించారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యము పట్ల జాగ్రత్తలు పాటించాలని, అశ్రద్ధ చేయరాదని, మంచి అలవాట్లు, ఆరోగ్య కరమైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించి ఆరోగ్య కరమైన జీవనము సాగించాలని కోరుచు అంగనవాడి కేంద్రమునందు పిల్లలకు ఇచ్చు పౌష్టికారము మరియు ఆరోగ్యము గురించి విచారించారు, ప్రాదమిక పాటశాల నందు కూడా పిల్లలకు ఇచ్చు పౌష్టికారము మరియు ఆరోగ్యము గురించి విచారించారు. ఈ కార్యక్రమములో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్ వెంకట రమణ , ఆరోగ్య కార్యకర్తలు శివ, మంజుల, ఎం ఎల్ హెచ్ పి సుస్మిత, అంగనవాడి టీచర్ వేదవతి, ఆశా కార్యకర్త నిర్మల, మున్తాజ్, హసీనా 104 సిబ్బంది లక్ష్మీపతి, మోహన్ పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటీలకు మంగళకర విద్యార్థి ఎంపిక

**పుట్టపర్తి రూరల్ నవంబర్ 5 ప్రభాత వార్త**

మండల పరిధిలోని జగరాజు పల్లి మంగళకర డిగ్రీ కళాశాల విద్యార్థి జాతీయస్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికయ్యారు. డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న భరత్ కుమార్ ఎస్కే యూనివర్సిటీ తరఫున ఈ పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. చండీగఢ్ లో పంజాబ్ యూనివర్సిటీలో జరిగే ఇంటర్ యూనివర్సిటీ లో జరిగే రగ్బీ ఆల్ ఇండియా యూనివర్సిటీ తరఫున ఎంపికయ్యారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల మంగళకర విద్యా సంస్థల మేనేజింగ్ ట్రస్టీ సురేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్, ట్రస్టీ ఆర్య ప్రకాష్, ఏవో జయచంద్ర రెడ్డి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఏ రమేష్ బాబు పిడి శ్రీనివాసులు అధ్యాపక బృందం విద్యార్థులు తదితరులు ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## గ్రామ రెవెన్యూ సదస్సులను విజయవంతం చేయాలి

**- రాజకీయ పార్టీ నాయకులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశం**

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆర్డీవో వసంత బాబు సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజన్ పరిధిలో అన్ని గ్రామ పంచాయతీలలో ఈనెల 6వ తేదీ నుండి జనవరి 8వ తేదీ వరకు గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి వత్సప్త బాబు పేర్కొన్నారు. గురువారం వివిధ రాజకీయ పార్టీల నాయకులతోనూ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతోనూ గ్రామ రెవెన్యూ సదస్సులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో అత్యధికంగా భూమి సమస్యలు, రెవెన్యూ సమస్యలు ఉన్నాయని వాటిపరిష్కారాన్నికోసం ప్రత్యేకంగా గ్రామసభలు నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని ఆయా గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకొని రెవెన్యూ సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. ప్రజలను చైతన్యవంతం చేయడంలో రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తమవంతుగా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ భాస్కర్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు

## కర్ణాటక మద్యం స్వాదీనం

**కంబదూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



పట్టుకున్న మద్యాన్ని చూపుతున్న పోలీసులు

కంబదూరు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శెట్టూరు మండలం చిన్నంపల్లి వద్ద ఇద్దరు వ్యక్తులు కర్ణాటక మద్యం తరలిస్తుండగా 71 మద్యం పాకెట్లను స్వాధీనం చేసుకున్నట్లు సిఐలు సుహాసిని, సునీల్‌కుమార్ గురువారం మీడియాకు తెలిపారు. అదే విధంగా ములకనూరు గ్రామంలో ఒక వ్యక్తి వద్ద నుంచి 13 ఏపి మద్యం బాటిళ్లు స్వాధీనం చ ఏసుకుని రెండు కేసులకు సంబంధించిన నింధితులను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్‌ఐలు నరేష్, శ్రీనివాసులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫెంగల్ దెబ్బకు నేలకొరిగిన వరి పంట

**- కురుగోడు తాలూకాలో రైతుల గగ్గోలు**

**బళ్లారి, డిశంబర్05, ప్రభాతవార్త;**



ఫెంగల్ తుఫాన్‌తో కురిసిన వర్షాలకు కురుగోడు తాలూకాలో నేలకొరిగిన వరి పంట

ఇటీవల సంభవించిన ఫెంగల్ తుఫాన్ కారణంగా జిల్లాలో అకాల వర్షాలు రైతులకు పెను ముప్పుగా పరిణమించాయి. జిల్లాలోని కురుగోడు తాలూకాలో రైతులు అధికంగా పండించిన వరి పంట ఫెంగల్ ఎఫెక్ట్‌కు అపారస్థాయిలో వరి పంట హానీకి గురయ్యింది. దీంతో చేతికొచ్చిన వరి పంట కాస్త తుడిచి పెట్టుకునిపోవడంతో తమ పరిస్థితి ఏమిటని రైతులు గగ్గోలు పెడుతున్నారు. తాలూకాలోని బాదనహట్టి, సిద్ధమ్మనహళ్లి, వద్దట్టి తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల విస్తీర్ణంలో రైతులు వేసుకున్న వరి పంట దాదాపు కోతకు వచ్చింది. ఇప్పటికే అన్నిచోట్ల వరికోత ప్రక్రియ కూడా మొదలయ్యింది. అయితే ఫెంగల్ కారణంగా కురిసిన వర్షాలకు పొలాల్లో ఉన్న వరి కంకులు మొత్తం వరి ధాన్యం తడిచిపోయిందని, తమకు ఇంకో దారి కనిపించడంలేదని వాపోయారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వ్యవసాయ అధికారుల్ని, రెవెన్యూ అధికారుల్ని పంటల వివరాలు సేకరించి నష్టపరిహారాన్ని అందజేయాలని రైతులు విజ్ఞప్తి చేశారు. తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసే దిశలో జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేయాలని వారు కోరారు.

## కొత్త ఎస్‌ఐకు సవాళ్ళెన్నో

**-సిబ్బంది కొరతతో సవాళ్ళను అధిగమించేనా**

**గుడిబండ డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ మండలం చుట్టూ కర్నాటక సరిహద్దును పంచుకున్న మండలం.ఈ మండలానికి కొత్తగా నియమితులైన ఎస్ఐ రాజ్ కుళ్ళాయప్ప కు సమస్యల రూపంలో అనేక సవాళ్ళు వేచి ఉన్నాయి.మండలంలోని గ్రామాలు కర్నాటక సరిహద్దుకు సమీపంలో ఉండడంతో గ్రామాలలో విచ్చలవిడిగా కర్నాటక మద్యం రాజ్యమేలుతోంది.సెబ్ అధికారులు అడపాదడపా దాడులు చేస్తున్న అక్రమ మద్యాన్ని అరికట్టలేకపోతున్నారు. దీనికి తోడు మట్కా,జూదం కొత్త ఎస్ఐకు సవాళ్ళుగా మారాయి.అలాగే సిబ్బంది కొరత, వాహనం కొరతతో గ్రామాలలో గస్తీ నిర్వహించలేకపోతున్నారు.మరి ఇలాంటి పరిస్థితుల్లో ఎస్ఐ కుళ్ళాయప్ప అరకొర సిబ్బందితో ఎంతవరకూ నెగ్గకురాగలరో వేచి చూడాలి.

## ఎస్‌ఐను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు

**గుడిబండ డిసెంబర్ 5 ప్రభాతవార్త:**



ఎస్ఐను మర్యాదపూర్వకంగా కలిసిన వైకాపా నాయకులు

గుడిబండ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజా కుల్లయప్ప ను వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్,వైకాపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఎస్ఐకు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారుఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు హనుమంతరాయప్ప,అశ్వత్,తిప్పేస్వామి, గుడదహళ్లి నాగరాజు కల్లురొప్పంఅనంతరాజు, వైకాపా మండల బీసీసెల్ అధ్యక్షుడు పాండు,గోపినాయక్,దేవరాజ్,కుమార్‌తదితరవైకాపానాయకులు పాల్గొన్నారు.

## లేట్ డేట్‌అఫ్‌బర్త్ సర్టిఫికెట్ ఇక సులభతరం

**- కళ్యాణదుర్గం తహసిల్దార్ భాస్కర్**

**కళ్యాణదుర్గం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



కళ్యాణదుర్గం తహసిల్దార్ భాస్కర్

పిల్లలు పుట్టిన వెంటనే పుట్టిన తేదీని నమోదు చేసుకోని సందర్భంలో ఆలస్యంగా డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు పొందడానికి గతంలో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనేవారు. గ్రామపంచాయతీ కార్యదర్శుల నుండి మున్సిపాలిటీలలో నాట్ అవైలబుల్ సర్టిఫికెట్ తీసుకొని, రెవెన్యూ ఇన్స్పెక్టర్, తాసిల్దార్, ఆర్డీవో కార్యాలయాల చుట్టూ తిరిగి లేట్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ పొందటానికి సమయంతో పాటు,అధిక వ్యయ్యాలను కూడా భరించాల్సి వచ్చేది. అయితే ఈ ఇబ్బందులను గుర్తించిన స్థానిక ఎమ్మెల్యే సురేంద్రబాబు పరిష్కారం మార్గాన్ని చూపాలని అధికారులను ఆదేశించడంతో సెల్ఫ్ డిక్లరేషన్ తో పాటు స్కూల్ రికార్డ్ తో ఎఫ్10లో దరఖాస్తు చేసుకుంటే ఆలస్యం లేకుండా లేట్ డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్లు మంజూరు చేస్తామని కళ్యాణదుర్గం తాసిల్దార్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సౌకర్యాన్ని అవసరమైన వారు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పంటల బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించాలి -ఎంపిపి ఈరన్న

**అమరాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**





ఎంపిపి ఈరన్న

రైతులు సాగుచేసిన పంటలకు సంబంధించి పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించి రైతులను ఆదుకోవాలని అమరాపురం ఎంపిపి కెంకెర ఈరన్న కోరారు. రైతులు సాగు చేసిన పంటలకు రైతులే బీమా ప్రీమియం కట్టుకోవాలని ప్రకటించడం బావ్యంకాదన్నారు. అమరాపురం మండలంలో దాదాపు పది వేల మంది రైతులు వున్నారని అతివృష్టి, అనావృష్టి కారణంగా కష్టాల్లో వున్న రైతులను ఆదుకోవాల్సింది ప్రభుత్వ బాధ్యత కాదా అన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రైతుల పంటలకు బీమా ప్రీమియం ప్రభుత్వమే భరించేదన్నారు. వ్యవసాయమే జీవనాధారంగా బ్రతుకుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రభుత్వం రైతుల పంటల బీమా మొత్తం ప్రీమియం వెంటనే చెల్లించి రైతులకు ఇన్సూరెన్స్ అందించే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.

## నేటి నుండి రెవెన్యూ సదస్సులు

**అమరాపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండలంలో శుక్రవారం నుండి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహాశీల్దార్ మారుతిప్రసాద్ తెలిపారు. శుక్రవారం బసవనపల్లి, ఆలదపల్లి, 10న వలస, వి.అగ్రహారం, 12న తమ్మడేపల్లి, 17న అమరాపురం, మద్దనకుంట, 20న హలుకూరు. 27న శివరం, 31న హేమావతి, జనవరి 3న నిద్రగట్టలో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వెంకటాపురం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షుడిగా వెంకటరమణప్ప ఏకగ్రీవం

**పావగడ, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

పావగడ తాలూకాలోని వెంకటాపురం గ్రామ పంచాయితీ నూతన అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకటరమణప్ప గురువారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గ్రేడ్ 2 తహశీల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. ఇంతకు మునుపు ఉన్న అధ్యక్షురాలు రాధమ్మ తన పదవీ కాలం ముగియడంతో రాజీనామా చేయడంతో ఖాళీగా ఉన్న అధ్యక్ష స్థానానికి గురువారం ఎన్నికలు జరిగాయి. గ్రామ పంచాయితీలో 12 మంది మెంబర్లు ఉండగా అందులో కాంగ్రెస్ పార్టీకి చెందిన వెంకటరమణప్ప ఒక్కరే నామినేషన్ వేయడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి గ్రేడ్-2 తహశీల్దారు చంద్రశేఖర్ తెలిఆపరు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 6 మంది మెంబర్లు, బిజెపి మెంబర్, జెడిఎస్ పార్టీకి చెందిన 5 మంది మెంబర్లు ఉండగా అందులో ఒక్కరు కాంగ్రెస్ పరాఋకి మ ద్దతుగా ఓటు వేయగా 4 మెంబర్లు గైర్హాజరు కావడంతో ఓటింగ్‌లో పాల్గొన్న 8 మంది కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయగా వెంకటరమణప్ప ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు.

## మృతి చెందిన తెదేపా కార్యకర్తలకు నివాళులు

**రొద్దం డిసెంబర్ 5 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మోపర్లపల్లి గౌరాజుపల్లి గ్రామాలకు చెందిన తెదేపా కార్యకర్తలు గోపాల్ చాకలి పోతన్నలు మృతి చెందడంతో తెదేపా నాయకులు నివాళులు అర్పించారు మోపర్లపల్లికి గ్రామానికి చెందిన గోపాల్ బైక్ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించాడు అలాగే గౌరాజపల్లికి చెందిన చాకలి పోతున్న అనారోగ్యంతో బాధపడుతూ చనిపోగా అక్కడికి వెళ్లి మృతులకు నివాళులర్పించడం జరిగింది. వారికి ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబాలకు తెదేపా పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని శశి భూషణ్ పటేల్ తెలియజేశాడు ఈ కార్యక్రమంలో సుబ్బ రత్నమ్మ రొద్దం నరసింహులు గుంటూరు సుబ్బరాయుడు మాజీ సర్పంచ్ నారాయణప్ప సర్పంచులు నాగరాజు మంజు ప్రభాకర్ కృష్ణ ఆది డీలర్ బాబు సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు

## ధర్మవరం నియోకవర్గం ప్రజల సమస్యలు పరిష్కరించడమే మంత్రిగారి లక్ష్యం

**- గ్రీవెన్స్‌డే కార్యక్రమం బత్తలపల్లి సచివాలయంలో విజయవంతంగా నిర్వహించిన మంత్రి కార్యాలయ సిబ్బంది**

**ధర్మవరం, డిసెంబర్ 5 ప్రభాతవార్త**



ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న మంత్రి కార్యాలయ సిబ్బంది హరీష్‌బాబు

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నేతృత్వంలో ధర్మవరం నియోజకవర్గంలో ప్రజల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారన్న విషయం మరోసారి రుజువైంది. ఈ మేరకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల ప్రకారం, గురువారం బత్తపల్లి మ ండల కేంద్రంలోని సచివాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం సచివాలయ సిబ్బందితో మంత్రి సిబ్బంది విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి నియోకజవర్గ ఇన్‌చార్జ్ హరీష్‌బాబు మాట్లాడుతూ.. ఈ తరహా కార్యక్రమాలు ప్రజల సమస్యలను తక్షణంగా పరిష్కరించడానికి ఎంతో మేలుచేస్తాయి. మంత్రి అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను తీసుకొస్తూ ప్రజలు నేరుగా ఎదురైన సమస్యలను పరిగణలోకి తీసుకుని వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నారు. అన్నారు. ఈ కార్యక్ర మం ద్వారా ప్రజలు తమ సమస్యలను సత్వర పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో నేరుగా చర్చించేందుకు అవకాశాన్ని పొందారు. ప్రభుత్వ కార్యాలయాల సేవల నిర్వహణ, మరింత మెరుగుపడేందుకు దీనితో సంబంధిత అధికారులపై గణనీయమైన ఒత్తిడి ఏర్పడింది. ప్రజల సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం లక్ష్యంగా మంత్రి తీసుకుంటున్న ఈ చర్యలు అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటున్నాయి అని పేర్కొన్నారు. గ్రీవెన్స్ అనంతరం బత్తలపల్లి మండల కేంద్రంలోని ఎంజెపి ఎపి బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన హరీష్‌బాబు, పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా, హరీష్‌బాబు విద్యార్థుల భోజన వసతులు గురించి అడిగి తెలుసుకుని, పాఠశాలలోని వంటశాలలను, తరగతి గదులను, పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. పాఠశాల పరిసరాలు సంతృప్తికరంగా ఉన్నట్లు గమనించిన హరీష్‌బాబు అభివృద్ధి చర్యలను చర్చించారు. పరిశీలన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసిన హరీష్‌బాబు, వారి ఆహారం, ఇతర వసతులపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యకరమైన ఆహారం, సరైన వసతులు వారి శ్రేయస్సుకు ఎంతో ముఖ్యమైనవని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో బత్తలపల్లి మండల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణలో సంచారజాతులకు 3 శాతం రిజర్వేషన్ ఇవ్వండి

**బళ్లారి, డిశంబర్05, ప్రభాతవార్త;**



ఛలో ప్రతిఘటన పోస్టర్లను విడుదల చేస్తున్నప్పటి దృశ్యం

ఎస్సీ జాతుల వర్గీకరణలో అలెమారి సంచారజాతులకు చెందిన ప్రజలు వేల సంఖ్యలో దళితులుగా ఉన్నారని, ఈ సముదాయం ప్రజలకు అధీకృత గుర్తింపు లేకపోగా, సమాజంలో అన్ని రంగాల్లో తిరస్కరణకు గురవుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అలెమారి ప్రజలకు 3 శాతం రిజర్వేషన్‌ను కల్పించాలని సంఘం అధ్యక్షులు శివకుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో గురువారంనాడు పత్రికాగోష్టిలో మాట్లాడుతూ అలెమారి సంచార జాతుల్లో సుమారు 49 ఉప కులాలు ఉన్నాయని, కేవలం ఒక శాతం రిజర్వేషన్ కల్పిస్తే తమ ప్రజలకు న్యాయం జరగదని, 3 శాతం రిజర్వేషన్ కల్పిస్తే మాత్రమే న్యాయం చేకూర్చినట్లువుతుందని పేర్కొన్నారు. షెడ్యూల్ కులాల జాబితాలో సంచార జాతుల సముదాయం, ఇతర సమాజాల కన్నా అత్యంత వెనకబడి ఉందని కాలిల్కర్ ఎల్.జి.హావనూరు నివేదికల్లో కూడా అలెమారి సముదాయాన్ని ఎస్సీ కులాల జాబితాలో అత్యంత వెనుకబడిన జాతిగా పేర్కొనడం జరిగిందని చెప్పారు. ఈ సముదాయం ఆర్థిక, శైక్షణిక, రాజకీయ, సామాజికంగా సర్వతోముఖాభివృద్ధి పొందేందుకు అంతర్గత రిజర్వేషన్‌లో 3 శాతం రిజర్వేషన్‌ను ప్రకటించాలని, సముదాయం ప్రజల వసతి ఉద్దేశ్యం కొరకు రూ.3 కోట్లు నిధులు తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిశంబర్ 13న బెళగావిలో జరిగే సువర్ణసౌధ అసెంబ్లీ సమావేశాల్లో తమ పోరాటాన్ని తెలియజెప్పేందుకు సువర్ణసౌధ ఛలో కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. అక్కడ ప్రతిఘటన జరిపి, తమ హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేస్తామన్నారు. తమ సమాజం నుంచి 1947 నుంచి ఇప్పటివరకు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఎస్‌లాంటి ఉద్యోగాలు పొందలేదని, రిజర్వేషన్ కల్పిస్తే ఉన్నతమైన ఉద్యోగాల్లో తమ సముదాయం వారు చేరేందుకు అర్హత పొందినట్లు అవుతుందని, సువర్ణసౌధలో జరిగే చలికాలం సమావేశాల్లో 3 శాతం రిజర్వేషన్ కల్పించే నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రిని డిమాండ్ చేస్తామన్నారు. ఈ సందర్భంలో ప్రజాపరివర్తన వేదిక జిల్లాధ్యక్షులు సి.ఆనంద్‌కుమార్, తోలుబొమ్మలాట కళాసంఘం అధ్యక్షులు సుబ్బన్న, తుడుగాడ సిద్దల సంఘం అధ్యక్షులు రామాంజనేయ, శంకర్, మారేష్, మహేష్, రుద్రాక్షి తదితరులు పాల్గొన్నారు.

## వెనకబడినవర్గాల శాఖలో అక్రమాలపై తనిఖీ జరపండి



అధికారికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

**బళ్లారి, డిశంబర్05, ప్రభాతవార్త;** వెనుకబడిన వర్గాల అభివృద్ధి సంస్థ బళ్లారి జిల్లా కార్యాలయం నుంచి కంప్లీ క్షేత్రంలో 74 లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయని, దీనిపై సమగ్ర దర్యాప్తు జరపాలని, సంబంధిత అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కర్ణాటక రాష్ట్ర కార్మికుల హక్కుల అభివృద్ధి సమితి సంస్థాపక రాష్ట్రాధ్యక్షుడు ఎం.మల్లేష్, వెనకబడినవర్గాల శాఖ మంత్రి శివరాజ్ ఎస్.తంగడిగికి జిల్లాధికారి ద్వారా ఫిర్యాదు చేస్తున్నట్లు, కార్యాలయంలో అక్రమాలకు పాల్పడిన వారిపై సం స్థ మేనేజింగ్ డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యను తీసుకోలేదని తెలిపిన ఆయన, ఈ అక్రమాల్లో లక్షలాది రూపాయల దుర్వినియోగం జరిగిందని, అక్రమాలకు కారకులైన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మంత్రి శివరాజ్‌ను కోరినట్లు చెప్పారు. ఈ సందర్భంలో బీజేపీ వెనుకబడినవర్గాల శాఖ జిల్లా కార్యదర్శి ఊళూరు సిద్దేష్‌తో పాటు కార్మికుల హక్కుల సభ్యులు పాల్గొన్నారు.

